# యషువ మెస్సీయ శరీరము ధరించిన యెలోహీమ్

యషువ మెస్సీయ ఆరాధనకు పాత్రుడు. యషువ మెస్సీయ శరీరము ధరించిన యెలోహీమ్. గనుకనే యషువ మెస్సీయను ఆరాధించిరి. ఆయన ఆరాధనకు యోగ్యుడని ఈ క్రింది వచనములు ఋజువు చేయుచున్నవి. మ్రొక్కిరి అని తెలుగులో వ్రాయబడినది కాని ఇంగ్లీషులో **worshiped** అని వ్రాయబడింది.

1. మత్తయి 2:11 ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి (ఆరాధించి) worshiped
2. మత్తయి 8:2లో ఇదిగో కుష్ఠురోగి వచ్చి ఆయనకు మ్రొక్కి (ఆరాధించి) worshiped
3. మత్తయి 14:33 నీవు నిజముగా యెలోహీమ్ కుమారుడనని చెప్పి ఆయనకు మ్రొక్కిరి (ఆరాధించిరి) worshiped
4. మత్తయి 28:9 ఆయన పాదములు పట్టుకొని ఆయనను మ్రొక్కగా (ఆరాధించగా) worshiped
5. మత్తయి 28:17 వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరి (ఆరాధించిరి) worshiped
6. మార్కు 5:6 వాడు దూరము నుండి యషువను చూచి, పరుగెత్తుకొని వచ్చి ఆయనకు నమస్కారము చేసి (ఆరాధన చేసి) worshiped
7. లూకా 24:52 వారు ఆయనకు నమస్కారము చేసి (ఆరాధన చేసి) worshiped
8. యోహాను 9:38 నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను (ఆరాధించెను) worshiped
9. హెబ్రీ 1:6 ఎలోహీం దూతలందరూ ఆయనకు నమస్కారము (ఆరాధన) worshiped చేయవలెనని చెప్పుచున్నారు.
10. ప్రకటన 5:14 ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము (ఆరాధన) worshiped చేసిరి.
    మత్తయి 9:18, 15:25, 18:26, మార్కు 15:19, అ॥కార్య 16:14, 18:7

యషువ మెస్సీయ 100% మానవుడు + 100% యెలోహీం. ఆయనలో రెండు (మానవత్వ +దైవత్వ) లక్షణములు కలవు. అవి అర్థమైతేనే గాని యషువ మెస్సీయ శరీరం ధరించిన యెలోహీమ్ అనే మర్మం అర్థం కాదు. మానవునిగా, యెలోహీమ్‌గా యషువ మెస్సీయ ఎలా పని చేసాడో చూద్దామా!

| మానవునిగా | యెలోహీమ్‌గా |
|---|---|
| 1. అబ్రహాము కుమారునిగా పిలువబడ్డాడు మత్తయి 1:2 | అబ్రహాముకన్నా ముందున్నవాడు, అబ్రహాము, ఇస్సాకు యాకోబుల యెలోహీమ్ యోహాను 8.58 |
| 2. దావీదు కుమారుడుగా పిలువబడ్డాడు | దావీదుకు సర్వాధికారి కీర్తనలు 110:1 |
| 3. మనుష్య కుమారునిగా పిలువబడ్డాడు | మనుష్య కుమారుని పోలిన యెలోహీంయై యున్నాడు. |
| 4. దేవుని కుమారునిగా పిలువబడ్డాడు | శరీరంలో ఎలోహీం |
| 5. చదువుకొనని వానిగా వున్నాడు | గొప్ప పాండిత్యం గలవాడు |
| 6. ఆకారమందే మనుష్యుడే | అంతరంగంలో ఎలోహీం |
| 7. ఆకలిగొనెను మత్తయి 4:2 | అనేకమందికి ఆకలి తీర్చెను ఆయనే జీవాహారము. |
| 8. దప్పిక గొనెను యోహాను 4:7 | అనేక మందికి ఆత్మీయ దాహము తీర్చెను యోహాను 4:10, 13,14, 7:37-39 |
| 9. నిద్రించెను మార్కు 4:38 | సముద్రమును గాలిని గద్దించి నిమ్మళింప జేసెను మార్కు 4:39-41 |
| 10. ఏడ్చెను యోహాను 11:35 | చనిపోయిన లాజరును లేపెను యోహాను 11:25,43,44 |
| 11. ప్రార్థించెను | ఆయన నామమున ఏది అడిగిన చేయువాడు యోహాను 14:14 |
| 12. అపహసించబడెను | ఆశ్చర్యపడి పొగడబడెను |
| 13. ఏమీ ఎరుగని వానిలా ఉండెను | సమస్తమును ఎరిగినవాడు |
| 14. శరీరమును బట్టి యూదులలో పుట్టెను | చావు పుట్టుకలు లేనివాడు |
| 15. వంశావళి కలిగినవాడు | వంశావళి లేనివాడు హెబ్రీ 7:1-3,6 |
| 16. సున్నతి పొందినవాడు | సున్నతితో సంబంధం లేనివాడు |
| 17. పండుగలను ఆచరించనివాడు | పండుగలను ప్రవేశపెట్టినవాడు లేవీ 23 వ అధ్యాయము |
| 18. ధర్మశాస్త్ర ప్రకారం జీవించినవాడు | ధర్మశాస్త్రముతో సంబంధం లేనివాడు 1 తిమోతి 1:8-11, యోహాను 10:34 |
| 19. ధర్మశాస్త్రమును జ్ఞాపకం చేసినవాడు మత్తయి 5:21,27,33,38,43 | ధర్మశాస్త్రమును మార్చినవాడు మత్తయి 5:22,28,34,39,44 |
| 20. భయపడి, దాగి పారిపోయెను | నేనే ఆయనను అని చెప్పి మనుష్యులను క్రింద పడవేసెను |
| 21. సముద్ర తీరమున నడిచెను | సముద్రముపై నడిచెను |
| 22. మనుష్యుడుగా కనబడెను యోహాను 19:5 | బలవంతుడైన యెలోహీమ్ నిత్యుడగు తండ్రి యెషయా 9:6 |
| 23. 50 సం॥లు కూడా కలిగి లేడు | ఆదియు అంతము ఈయనే |
| 24. ఆ దినమును గూర్చి, ఆ గడియ గూర్చి ఎరుగడు మార్కు 13:32 | సమస్తమూ ఎరిగినవాడు యోహాను 21:15-17, కొలస్సీ 2:3-10 |
| 25. వడ్లవాని కుమారుడుగా కనబడెను మత్తయి 13:55 | యెలోహీమ్ కుమారుడుగా వచ్చినట్లు చూడ గలము లూకా 1:33 |
| 26. మరణించెను యోహాను 19:33 | జీవాధిపతి మరణపుట్టుకలు లేనివాడు |
| 27. పన్ను చెల్లించినవాడు మత్తయి 17:24-27 | పన్ను చెల్లించనక్కరలేనివాడు/ పన్ను తీసుకొనువాడు మత్తయి 17:26 |
| 28. దయ్యము పట్టినవాడనిరి యోహాను 7:19,8:49 | దయ్యములను వెళ్ళగొట్టినవాడు మార్కు 9:25 |
| 29. మోసపుచ్చు వాడనిరి యోహాను 7:12 | ఏ దోషము లేనివాడు |
| 30. పాపిగా కనిపించాడు యోహాను 9:16,24,25 | పాపము లేనివాడు |
| 31. వెర్రివానిగా కనిపించాడు యోహాను 10:20 | మహాజ్ఞాని కొలస్సీ 2:3 |
| 32. తిండిబోతు, మద్యపాని, సుంకరులను పాపులకును స్నేహితుడని అన్నారు. మత్తయి 11:19 | పరలోకము నుండి వచ్చిన జీవాహారము యోహాను 6:35, దప్పిక తీర్చువాడు యోహాను 7:37 |
| 33. పాపుల స్నేహితుడు మత్తయి 11:19 | పాపుల రక్షకుడు 1తిమోతి 1:15 |
| 34. బెయెల్జెబూలు వలన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడనిరి మత్తయి 12:24 | యెలోహీమ్ వ్రేలితో దయ్యములను వెళ్ళగొట్టుట మత్తయి 12:28 |
| 35. మూర్ఖులైన యూదులు (స్వకీయులు), సహోదరులు అంగీకరించలేదు. యోహాను 1:11,7:5 | లోకము నమ్మింది ఆయన వెంట పోయింది 1తిమోతి 3:16 |
| 36. యావె దూషణ చేయుచున్నాడనిరి మార్కు 2:7 | పాపములను క్షమించు యెలోహీమ్ మార్కు 2:10 |
| 37. చంపబడి సమాధి చేయబడెను మార్కు 15:46 | చావు - పుట్టుకలు లేనివాడు |
| 38. లోకపాపములను తీసివేయు యెలోహీమ్ గొర్రెపిల్ల యోహాను 1:29 | లోకమును ఎంతో ప్రేమించి రక్షించు యెలోహీమ్ యోహాను 3:16, 12:19 |
| 39. 30 వెండి రూకలకు అమ్మబడెను మత్తయి 26:15 | స్వరక్తముతో సమాజమును కొనిన యెలోహీమ్ అ॥కార్య 20:28 |
| 40. ప్రవక్తగా కనబడ్డాడు యోహాను 4:19 | మెస్సీయ యోహాను 4:26 |
| 41. పంపబడిన వాడుగా కనబడ్డాడు గలతీ 4:4 | శరీరం ధరించి దిగివచ్చినవాడు 1తిమోతి 3:16 యోహాను 3:13 |
| 42. పాపిగా పిలవబడ్డాడు | పాపికాడు యోహాను 8:46 |
| 43. శిక్ష అమలు చేయువాడుగా కనబడ్డాడు యోహాను 8:3-5 | శిక్ష విధింపని తండ్రి యోహాను 8:10,11 |
| 44. యోహాను కన్నా వెనుకపుట్టాడు | యోహాను కన్నా ముందున్నవాడు యోహాను 1:15,26,30 |
| 45. మనుష్య కుమారునిగా కనబడుతున్నాడు | శరీరం ధరించిన యావె యోహాను 1:51 |
| 46. ప్రవక్తగా కనబడుతున్నాడు | తండ్రి యోహాను 6:62,63 |
| 47. నేరం మోపబడిన వానిలా నిలబడ్డాడు | ఏ దోషము లేనివాడని ఋజువు అవుతుంది |
| 48. అక్రమకారుడు అని అన్నారు | ఏ తప్పు లేనివానిగా ఋజువు అయింది |
| 49. శరీరం మాత్రమే దృశ్యమైనది | అదృశ్యంగా యెలోహీమ్ |
| 50. బలి అయ్యాడు | బలిని అంగీకరించాడు. |